శ్రీ కేశవాది చతుర్వింశతి
నామ స్తోత్రము

శ్రీరస్తు.

శ్రీప్రసన్నరాఘవపరబ్రహ్మణేనమః

సరససంగీత సాహిత్య విద్యా ప్రావీణ్యులును

భాగవతాగ్రగణ్యులు నగు

బో - మూర్తినాయనివారి జ్యేష్ఠపుత్రులైన

బో - సుబ్బన్నదాసాఖ్య కవివర్యునిచే రచియింపఁబడిన

శ్రీకేశవాఖ్య దమయంతీ[illegible] సంకీర్తనలు.

శ్రీమాన్, కోచెంగోడ - శ్రీనివాసాచార్య వర్య

చరణకమల సంబంధులును

కవితా నిదాన శ్రీసుబ్బన్నదాస

ప్రియ ప్రథమశిష్యులును

సంగీతస్వర ప్రస్తార సాగర గ్రంథకర్తయును

భగవత్కథా సంచరితులును, శ్రీహరికథకుండగు

కామాదిగుణయుత సామాన్య జన [illegible] నామాంకిత

కావేరిపాక - రామానుజదాసులవారివలన సరిచూడఁబడి

బో - బాబయ్యనాయనివారివలన

కే - సుబ్బరాయలునాయనిగారిచే,

శ్రీలక్ష్మీనారాయణ అండు కంపెని.

అ - కేంపెలినాయకన్ వీధి, లవల్లె,

ముద్రింపఁబడి ప్రకటింపఁబడెను.

కాపీరైట్.] ౧౯౧౪ సం. [వెల ౬ అణాలు.

Kosevadi Chatiwest

Nane Kitab

శ్రీరస్తు.

శ్రీప్రసన్న రాఘవపరబ్రహ్మణేనమః

సరససంగీత సాహిత్య విద్యా ప్రావీణ్యులును

భాగవతాగ్రగణ్యులు నగు

బో - మూర్తినాయనివారి జ్యేష్ఠపుత్రులైన

బో - సుదర్శనదాసాఖ్య కవివర్యునిచే రచియింపఁబడిన

శ్రీకేశవాది చతుర్వింశతినామ సంకీర్తనలు.

శ్రీమాన్, ఈచంబాడి - శ్రీనివాసాచార్య వర్య

చరణ కమల సంబంధుండును

కవిత్వగాన నిధాన శ్రీసుదర్శనదాస

ప్రియ ప్రథమశిష్యుండును

సంగీతస్వర ప్రస్తారసాగర గ్రంథకర్తయును

భరతకళా సంభరితుండును, శ్రీహరికథికుండగు

కానూరిగుణాయుత సామాన్య జన నిరసన నామాంకిత

కావేరిపాకం - రామానుజదాసులవారివలన సరిచూడఁబడి

బో - బాబయ్యనాయనివారివలన

కేశా - సుబ్బారాయలునాయుడుగారిచే,

శ్రీలక్ష్మీనారాయణ అచ్చు కంపెని.

ఆ - వేంబలినాయకర్ వీరలవల్ల,

ముద్రింపఁబడి ప్రకటింపఁబడియె.

 ౧౯౧౪ సం. [వెల ౬ అణాలు.



శ్రీరస్తు.

విషయసూచిక.

శ్రీరస్తు.

శ్రీమతే రామానుజాయనమః.

శ్రీకేశవాది చతుర్వింశతినామ సంకీర్తనలు.

తనియలు.

శ్లో॥ శ్రీశైలేశదయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవమ్ ।
యతీన్ద్రప్రణవం వన్దే రమ్యజామాతరం మునిమ్॥
లక్ష్మీనాథసమారంభాం నాథయామునమధ్యమామ్ ।
అస్మదాచార్యపర్యంతాం వందేగురుపరంపరామ్॥

ఉ॥ శ్రీరఘురాముపాదసరసీరుహముల్ మదినిల్పినాడనై ।
సారసనేత్రిగొల్చు వరసన్నుత భూసుత నిల్పు లక్ష్మిగన్ ।
నారదసన్నుతించి యనిశంబును రామునిభక్తి నెన్నగం ।
శ్రీకర నంజపించుచును బ్రేమనుగొల్చెద నిష్టసిద్ధికిన్ ।

క॥ ఎడతెగక రామునామము గడుసేయక నిలిచి పుణ్యములగన్ ।
అడిగేదనాపదలన్ విడువక రాముని గొల్చెదనయముభక్తిన్॥

కేశవాయనమః - అనుటను తాత్పర్యము.

శ్లో॥ క ఇతి బ్రహ్మణో నామ ఈశోహం సర్వదేహినామ్ ।
ఆవాం తవాఙ్గే సమ్భూతౌ తస్మాత్కేశవనామవాన్॥

అనగా శ్రీమహాభారత శ్లోక ప్రకారము బ్రహ్మరుద్రేంద్రాదులు మొదలుగాగల చరాచరాత్మక ప్రపంచము శ్రీహరియందు జనించి వహింపబడుచున్నది గనుక కేశవుఁడను నామము గలిగెను.

ఇందుకు సూత్రము - కశ్చ ఈశశ్చ తావుభౌ కేశవౌ । సూత్రముతే సంకల్పస్మృతిరితి కేచిత్ కేశవః॥ సూ॥ శోభనాః, కేశాః, యస్యసః॥ అను మరియొక సూత్రప్రకారము సుందరములును శోభనములును గు మంచి తల వెంట్రుకలు గలవాఁడగుటచే కేశవుఁడాయెను.

సూ॥ కేశీనమసురం హతవానితియను వేరొక సూత్రప్రకారము కేశియను నసురునిజంపిన వాఁడౌటవలన కేశవుఁడనం బడియెను.

శ్రీ కేశవనామ సంకీర్తనలు.

శ్రీ కేశవాదినామ శ్లోకములు.

శ్లో॥ శ్రీమత్కేశవనామంచ శ్రీమన్నారాయణస్తథా ।
మాధవాంకితగోవింద విష్ణునామసదాస్మరన్ ॥ ౧.
మధుసూదనశరణ్యో త్రివిక్రమ పదంభజే ।
వామనాయమనోరంజ శ్రీధరాయనమస్థితే ॥ ౨.
హృషీకేశాయనమవే పద్మనాభపదాశ్రయః ।
దామోదరాయగోపాల సంకర్షణానుపాలక ॥ ౩.
వాసుదేవాయనమవే ప్రద్యుమ్నసర్వకారణా ।
అనిరుద్ధమహాతేజా పురుషోత్తంసదాభజే ॥ ౪.
అధోక్షజకృపామూర్తే నారసింహమహాకేనమః ।
అచ్యుతాయపరబ్రహ్మ జనార్దనస్మరంతథా ॥ ౫.
ఉపేంద్రసురసేవ్యాయ హరినామ సదాజపమ్ ।
కృష్ణనామాంత సంపూర్ణం చతుర్వింశతి స్తోత్రయే ॥ ౬.



శ్రీరస్తు.

శ్రీకేశవనామసంకీర్తనలు.

౧. శ్రీకేశవాయనమః.

క॥ కేశవనీనామమునుమది । వాసిగబఠియించుచుసట్టి వరయోధులకున్ ।
దోసములంటవుగనవను । దాశరియని సుప్రకాశ రాయపురీశా॥

శాహానరాగము - ఝంపతాళము.

పల్లవి.

శరణు కేశవరాయ - శరణు భక్తసహాయ

అనుపల్లవి.

శరణు శ్రీదేవరాయ - శరణుమునిధ్యేయా। శరణు-శరణు॥

చరణములు.

శరణుపల్లవపాద - శరణువేణువినోద -
శరణులక్ష్మీనాథ - శరణునిత్యామోద। శరణు-శరణు॥

శరణుహాటకచేల - శరణు ఆగమమూల -
శరణుసద్గుణశీల - శరణుసురపాల॥ శరణు-శరణు॥

శరణుదోషవినాశ - శరణుమంజుళభాష -
శరణురాయపురీశ - శరణుసుప్రకాశ॥ శరణు-శరణు॥

౨. శ్రీమన్నారాయణాయనమః. తాత్పర్యము.

సూ॥ నారశబ్దాః। అయంతే నిర్గచ్ఛంతే। యస్మాత్సనారాయణః॥ నారాయణాదన్యః, అనారాయణః, అనారాయణోభవతీతినారాయణః, శబ్దగమ్య ముత్యర్థః॥ ఎవనివలన శబ్దములు బైలువెళ్లుచున్నవో, అతడు, నారాయణుడు నారాయణునిగాని వాసు అనారాయణుడు అనారాయణుడుగాని నాప

నారాయణుఁడు అనగా శబ్దగమ్యుఁడనుట, నారాయణః, సూ॥ నరస్యే దంనారం అవతారేషునారం వపురయత ఇతి నారాయణః, తా. నర సంబంధమైన శరీరము నారము అవతారములయందు నరశరీరముల బొందువాఁడు సూ॥ అయగితౌ, నారా, ఆపః, అయనం, స్థానం, యస్య సహ॥ నారమనగా జలము దానిస్థానముగాఁ గలవాఁడు సూ॥ నరసమూహోనారంతస్యాయన మితి వాతదయ నమస్యేతివా॥ తా. నరసమూహమున లేక చేతనాచేతన సంఘాతంబైన ప్రపంచమునకు ఆధారాధేయుమైనవాఁడు నారాయణుఁడనఁబడును.

శ్రీమన్నారాయణాయనమః.

క॥ నారాయణనీనామము । పారాయణఁజేతునాకు పాపములెల్లన్ ।
దూరానునుదోలగింపుము । దారాయిటునుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, భైరవిరాగము - మిశ్రగతి - ఏకతాళము.

పల్లవి.

నారాయణనీవిటురారా మంగళాకార నతసమానసహితాకరా -
నందసుమార నమ్మియున్నాఁడనురా॥ నారా।

అనుపల్లవి.

సారములేని సంసారములోఁబడి దారిదెలియకను తిర్రిబడియున్న -
జేరినాకొక దారిజూపు గంభీరుడనుచును నీమ్మ్రొదుపద -
వారిజంబులనమ్మినాఁడను వాసవార్చితకేశవాహరి॥ నారా।

చరణములు.

వసుధలోన దశదిశలునుగొనియాడ - దశరథమహారాజతనయుఁడవైపుట్టి
కుశికసుతునివెంటను - జనితాటకఁగూల్చి తమ్మునిజంటను -
ఏఁజనక వసుదేశునియింటను - శివునివిల్లు -
ననమబల శౌర్యాధికుఁడవై - బట్టిరెండుగవిరిచి వేడ్కగ -
శశిముఖిగాకి వివాహము - జేసితివి ప్రఖ్యాతిగాహరి॥ నారా॥

జనకవాక్యపాలనము జేయుటకు - ననుజసతియుతుడవై వేగమెనీవు -
వనమునకేగుదెంచి - యుండగను రావణుడు సీతనువంచించి -
ఎత్తుకజన్న - వెనుక హనుమంతుగాంచి - సంతసించి -
దినకరునితనయుని సహాయము - ననుజలధిబంధించి లంకను -
మొనసిముట్టడిబెట్టితివిభవ - మోచనాంబుజలోచనాహరి॥ నారా॥
ఈరీతిగా నలఘోరపాతకుని - పౌరజనపుత్రపౌత్రులతోడ -
ధారుణిబడజేసి - సీతనుగూడి - ఆరూఢిగనుమీరి - పుష్పకమెక్కి -
జేరితయోధ్యాపురి - బట్టముగట్టుక -
కూరిమిని బృందారకులనిజ - కోరికల సమకూర్చితివివర -
భూరికరుణాసాగరాయ - పురపతే సతసురపతేహరి॥ నారా॥

3. శ్రీమాధవాయనమః. తాత్పర్యము.

సూ॥ మాయాః, లక్ష్మ్యాః, ధవః, లక్ష్మీదేవికి భర్తయైనందు వల్లనున్న॥ సూ॥ యదోర్జాయామ్నతోత్రిమధుః। తద్వంశ జత్వాన్మాధవః॥ తా. యదువనెడి వానిపెద్దకొమరుడు మధుడు అతనివంశమున బుట్టినవాడు మాధవుడు. సూ॥ మధూయతేశత్రూనితివా॥ శత్రువుల కంపింపజేయువాడు మాధవుడనబడును.

క॥ మాధవనినుగొల్చెదనా। ఖేదములెడబాపినీదు కింకరునిగన।
న్నాదరణజేయగాదయ। రాదుగదా సుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, యమునాకల్యాణి - రాగము - ఆదితాళము.

పల్లవి.

మాధవరాయ - సద్బ్రోపరావర॥ మాధవ॥

అనుపల్లవి.

మోదముతోడభవదియ్యమూసుప్రసాదమొసగినను సుగుణనేలరా॥మా॥

చరణములు.

బాలసఖుడుకుచేలుడు తెచ్చిన - చేలముసందున దెచ్చినయటుకుల।
చాలప్రియంబునచవిగొనిసత్కృపా - లోలుడై వరములొసగినవరుడవు॥

మానినియైన ద్రౌపతియనుతన - మానముబోనవమానమునొందిన -
శ్రీనిధినీదుధ్యానముజేసిన - పూనికతోదయ పూనిరక్షించిన॥ మా॥
దాసులబ్రోచు దైవమీవనియెంతో - ఆశనునీస్తుతి జేసినసన్నిటు -
గాసిలజేయ తగదురాయపుర - వాసకరీనవరవరదకుందరదా॥ మా॥

౪. శ్రీగోవిందాయనమః. తాత్పర్యము.

సూ॥ గాం భూమిం, విందవాః గోవిందవః॥ భూమిపొందిన వాడ అనగా భూదేవినాయకుడు॥ సూ॥ గాంధేనుంవిందతీవా, గోవులను పొందినవాడను అనగా గోవులను వాటిప్రాయమైన చేతనులను స్వాధీనపరచుకొని పాలించువాడనబడును.

క॥ గోవిందయనుచునేనిను । భావంబునవిల్పిపూజభక్తినలిపెదర ।
గావుముననుదయతోడను । రావణహరనుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, ధన్యాసిరాగము - మిశ్రగతి - ఏకతాళము.

పల్లవి.

గోవిందనివాదములేగతియని కోరియున్నాడనెదా - సదాహరి॥ గోవిం॥

అనుపల్లవి.

సేవకుడైననేజేసినభవముల - పావనచరితా బారదోలుహరి॥ గోవిం॥

చరణములు.

దాసివునీవనుచు ముదమునసీ - దరిజేరితిమ్రొక్కుచు -
శ్రీశకనివదననీతారమణతుల - శేదళభూషణ ప్రీతితోబ్రోవుము॥ గో॥
బాలుడమూఢుడను తామసుడను -
పాపపుశీవుడను మేలోర్వనివాడమిత్రభేదకుడ -
కూరిమితోనను - మన్నింపవేహరి॥ గోవింద॥
పామరుడనునీచుడకలనైనను - రామాయననివాచ్యుడ -
తేమారునుపర - భామినులనుజూచి -
కామించితినీసన - కారుణ్యాంభోనిధి॥ గోవింద॥

వాసవాదివినుత - రాయపుర - వాసమంగళచరిత -
భాసురాంగనేదోసకారినైన - దాసరితప్పులుదండముతోసరి॥ గో॥

౫. శ్రీవిష్ణవేనమః. తాత్పర్యము.

సూ॥ విశ్వవేష్టివ్యాప్నోతీతివిష్ణుః॥ విశ్వమును వ్యాపించియుండువాడు॥ సూ॥ సర్వం విష్ణుమయం జగత్॥ అనుటవల్లను జగమంత నిండియున్నవాడౌటచేత విష్ణువనే పేరుగలవాడనుట.

క॥ విష్ణుడనీపదయుగముల। నిష్టముతోనాదుమదిని నిల్పిభజింతుగ।
గష్టములబారిబోలుము। స్రష్టవినుతసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, ఖరహరప్రియరాగము - ఆదితాళము.

పల్లవి.

విష్ణుడనీవువేల్పవై యుండగ - వ్యర్థపుదేవ్రులేలనేనాకు॥ విష్ణు॥

అనుపల్లవి.

నిష్టముదీర్చునింతితానుండగ - కష్టపువారకాంతయదేలె॥ విష్ణు॥

చరణములు.

పొచ్చపుజాళువతోనమరించిన - హెచ్చగుభూషణా లింటిలోనుండగ।
తుచ్ఛములైనసొమ్ములువాల్చెడి - యిచ్ఛనుబొందనేలనెనాకు॥ వి॥
పొందుగనాకముహోలగజాలిన - సుందరసౌధపు మందిరముండగ -
గుందుచు మాలగుడిసెలలోపల - గొబ్బునదూరనేలనేనాకు॥ విష్ణు॥
వాయునుతావన రాయపురసదన - బాయకభక్తుల పాలనజేయను -
నాయకుడీవై య్యుండగనన్యుల - నమ్మిసేవింపనేలనెనాకు॥ విష్ణు॥

౬. శ్రీమధుసూదనాయనమః. తాత్పర్యము.

సూ॥ మధోరసురస్య॥ రిపుః, మధురిపుః॥
మధుతనెడి రాక్షసునికి శత్రువైనవాడనుటనని దెలియునది.

క॥ మధుసూదన నిన్ననయము। వదలకభజియింతునాదు వాంఛలొసగుమా। సదయుడవీవై కుందను। రదనాహారిసుప్రకాశరాయపురీశా॥

కీర్తన, పూరికల్యాణి - రాగము - తిశ్రగతి - ఏకతాళము.

పల్లవి.

మధుసూదనా - నను బ్రోవవే॥ మధు॥

అనుపల్లవి.

పదిలంబుగా నీవె దైవమని - మదినమ్మినే నీపాలబడితి॥ మధు॥

చరణములు.

పతితులపాలనజేతునని - సతతంబు చేతను కంకణం -
బతిప్రేమతోడ ధరియించిమున్ను - పతితులపావనుల జేసిన॥ మధు॥

పరమాత్మ నీ వరభక్తుడైన - కరిరాజు నక్రము చేజిక్కి -
హరియాదిమూల మనివేడగానే - బిరబిరనా కరినిగాచిన॥ మధు॥

అనయంబు నీపదవారిజంబు - లనుభక్తితో డనుసమ్మితీ -
ఘనరాయపురిమును నేలుచున్న - వనజాక్షశ్రీ వాసవాదినుతా॥ మ॥

౭. శ్రీత్రివిక్రమాయనమః. తాత్పర్యము.

సూ॥ బలిబంధనకాలె త్రిషులోకేషు త్రయోవిక్రమాః, పాదన్యాసాయస్వసః॥ బలిబంధనకాలమందు మూడులోకములను విశ్వరూపుడై మూడడుగులుగా గొలిచినవాడగుటచేత త్రివిక్రముడనే పేరు గలవా డనంబడును॥

క॥ శరణు త్రివిక్రమయనుచును। మరువక స్మరియింతునాదు మానసమున। న్నరమరసేయకుమాశు। భ్రరదనహరిసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, యమునాకల్యాణి - రాగము - మిశ్రగతి - ఏకతాళము.

పల్లవి.

హరి త్రివిక్రమా - నా - కభయమొసగుమా॥ హరి॥

అనుపల్లవి.

చరణవిజితసరసిజాత- సదయామాహృదయా యిదే నీపదములెదనమ్మితిర॥ హ॥

చరణములు.

రావణమదహరా - నను వేగ - రక్షింపవే శ్రీకరా -
భావజారినుతపదసరసిజ- భరణాభరణాకరుణాకర శ్రీధరణీరమణా॥ హ॥
మేరునగధీరా - నీకు - మిక్కిలి మ్రొక్కెదరా -
వేరే దైవముల వేడగబోనుర-ద్విరదవరదశుభకరదానందసురదా॥ హ॥
వాసవాదివినుతా - రాయపుర - వాసశుభచరితా -
భాసురాంగనీ పదములెగతియని -
పదిలంబుగనామదిలో భజియించెదరాగదరా॥ హ॥

౮. నారాయణనమః. తాత్పర్యము.

బలిచక్రవర్తియూమొదర్చి ఇంద్రలోకమాక్రమించుటకు ప్రయత్నించుచుండగ శ్రీమన్నారాయణమూర్తి వటువై బలిచక్రవర్తివద్దకువెళ్లి మూడడుగుల స్థలము యాచించి విశ్వరూపుడై బలిచక్రవర్తిని పాతాళలోకమునకు కణగద్రొక్కి ఇంద్రాదులను రక్షించుట.

క॥ నారాయనయీపదయుగములు। నారాయమున పూజజేతు నళినభవనుతా।
కామితము లొసగుమాసు। త్రామార్చిత సుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, మోహనరాగము - ఆదితాళము.

పల్లవి.

నారాయణా - వరములనొసగరా॥ నా॥

అనుపల్లవి.

నామనవినివిని నను రక్షింపను - నీమనసున ప్రేమనించి వేగయిటు॥ నా॥

చరణములు.

అంచితముగనాదు - సంచితములనెల్ల -
త్రుంచియునన్ను రక్షించవేగయిటు॥ నా॥
పాతకుడగునను-నేతీరునన్నైన - సీతాపతినను స్థిరముగబ్రోవయిటు॥ నా॥
నేరకతప్పులు నేనుజేసితిగాని - మారజనకనను మన్నించిబ్రోవయిటు॥ నా॥
వేయుభంగులనీను వేడిననీమది-నాయిజేయకుర రాయపురీశాయిటు॥ నా॥

౯. శ్రీధరాయనమః. తాత్పర్యము.

శ్రీమన్మందకటాక్షలబ్ధ విభవ బ్రహ్మేంద్రగంగాధరామ్॥ (అను ప్రమాణము చొప్పున) విధిశివాది సర్వచేతనులకు ఐహికాముష్మికాది సర్వ పురుషార్థములిచ్చి బ్రోచే జగజ్జననియైన శ్రీమహాలక్ష్మిని తన వక్షస్థలమందు ధరియించి జగత్పతి తానని బరగు శ్రీయఃపతిని సమస్కరించెద ననుట.

క॥ శ్రీధరనీవేగతియని । మోదముతో దలచినేను మోక్షాసక్తిన్ ।
నీదరిజేరితిబ్రోవగ । రారాహరి సుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, కల్యాణిరాగము - రూపకతాళము.

పల్లవి.

శ్రీధరకరివరదా గుణశేఖరావినుము - హరిశ్రీకరా దాసవశీకరా॥ శ్రీ॥

అనుపల్లవి.

సాధువులను సనుదినమును - సరగను కరుణించితివని -
నీదరిజేరితిని త్రిభువనేశ్వర - ఖగేశ్వరచరణ॥ శ్రీధర॥

చరణములు.

నేరకతనయులుజేసిన - నేరములను తలితండ్రులు -
కూరిమికనుపున నిడుకొని - కృపజూచు పగిది
బాలుడమూఢుడ దీనుడ - పరమలోభుడను నీచుడ -
కూలకర్ముడను కామ-క్రోధ సహితుడ -
మాలిమితోనుత నన్నిక - మన్ననజేసియు జాలుని -
పాలుగజేయక బ్రోవుకృ-పానిధి సుగుణోదధిహరి॥ శ్రీ॥
నీసరిబోలిన వేల్పుల - నిఖలజగములను గానక -
నీసేవకుడనై మదిని నిన్నే నమ్మితి - నోశశిముఖనీనిజ -
దాసులలో నొక్కనిగజేసి బ్రోవురాయపురని -
వాసవిబుధతోషణహరి॥ శ్రీధరకరివరదా॥ శ్రీ॥

౧౦. శ్రీహృషీకేశాయనమః. తాత్పర్యము.

సూ॥ హృషీకాణామింద్రియాణామీశః।

ఇంద్రియములకు నీశ్వరుండగాన హృషీకేశుఁ డనంబడును.

క॥ వందనము హృషీకేశా। సుందరశుభలాంఛన శ్రీ [illegible] భవవిలాస।
[illegible] రాయపురీశా

[illegible] - [illegible].

పల్లవి.

వందనం హృషీకేశా - [illegible] । వందనం॥

అనుపల్లవి.

ముందర [illegible] వందనం।

చరణములు.

[illegible] మేరు [illegible] భవవిదారి [illegible] హా
[illegible] శ్రీహరి। [illegible]॥
[illegible] కనుగను [illegible] హరి।
[illegible] శ్రీహరి॥ [illegible]॥
[illegible] నిరంతరము॥ హరి।
[illegible] మునసమ్మతాడను॥ హరి।
[illegible] హరి-వం॥
రాయపురమున [illegible]

౧౧. శ్రీపద్మనాభాయనమః. తాత్పర్యము.

సూ॥ [illegible]
తామరకమలము [illegible] పద్మనాభుఁ [illegible].

క॥ శ్రీపద్మనాభ [illegible] ।
[illegible]

కీర్తన, జంఝూటిరాగము - మిశ్రగతి - ఏకతాళము.

పల్లవి.

పద్మనాభా - పద్మనాభా॥

అనుపల్లవి.

పలుకవి దేమిపాపమా పంతమాహారి॥ పద్మనాభా॥

చరణములు.

నీవెతల్లిదండ్రి దైవమనుచును -
భావించియున్నాడ యిదియేమిపాపము పంతమాహారి॥ పద్మ॥

మధురములైననీమాటలునాతో -
సదయుడవై బల్కవిదియేమిపాపము పంతమాహారి॥ పద్మ॥

దాసులభుడనితలచినినుస్తుతి -
జేసినమాట్లాడవిదియేమిపాపము పంతమాహారి॥ పద్మ॥

నాయెడదయలేకనన్నిట్లుజేసెదవు -
రాయపురాధీశ యిదియేమిపాపము పంతమాహారి॥ పద్మ॥

౧౨. శ్రీదామోదరాయనమః. తాత్పర్యము.

సూ॥ ఉదరేదామయస్యేతిదామోదరః॥ వుదరమందు తులసీ మాలికలుగలవాడనుట॥ సూ॥ దామ్నావుదరేమాత్రాబంధః॥ బాల్యమందు యశోదాదేవిచేత పలుపున నుదరమందు కృష్ణుడు గట్టబడినవాడౌటచేత దామోదరుడను నామము గలిగెననబడును.

క॥ దామోదరనీనామము। నేమారునుదలచినట్టి విమలాత్ములకున్।
కామ్యంబులొసగుమపురుషు। రామాహారిప్రకాశరాయపురీశా॥

కీర్తన, ఖరహరప్రియరాగము - ఆదితాళము.

పల్లవి.

దామోదరానామమునవిని - లక్ష్యంబుగనుపాలింపుమా॥ దామోదరా॥

అనుపల్లవి.

నీమంబుతోడనునిన్నె - నిత్యంబుమదివలచువాడ॥ దామోదరా॥

చరణములు.

జపముసేయుటకొసరణిఁనేనెరుంగా - నుపవాసములనుండనేనెరుంగా -
చపలమానసుడసర్వమూఢుడను - నెపములెన్నకనన్నేలుకొనుమా॥దా॥
జారచోరనీనుసాటివేల్పులింక - వేరనుచుమదినిశ్చయించినిన్ను -
సారెకునుస్తుతిసల్పుచున్ననాపై - నేరమెన్ననీకునీతియటరా॥దామోద॥
తోయజాక్షనినుస్మరియింపకనా - ప్రాయమెల్లనేలపాలాయనయ్యా -
బాయజాలనినురాయపురనివాస -
హాయిగానునననునాదుకొనుమా॥ దామో॥

శ్రీసంకర్షణాయనమః. తాత్పర్యము.

సూ॥ శత్రూన్ ప్రళయేజనాన్వా సంకర్షతి సంహరతీతిసంకర్షణః॥
దేవఋషులకు శత్రువులైన రాక్షసులనున్ను ప్రళయమందు బ్రహ్మాదిపిపీలికాంత సర్వపదార్థములనున్ను సంహరించు వాడగుటంజేసి సంకర్షణుడనంబరగును.

క॥ సంకర్షణాయనిమదిఁలో। పొంకముగభజించునట్టిపుణ్యాత్ములకుఁ।
సంకటముహతముధరిచ। క్రాంకితకరసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, హుసేనిరాగము - ఆదితాళము.

పల్లవి.

సంకర్షణాఖ్య సంక్రందనాదివినుత॥ సంక॥

అనుపల్లవి.

పంకేరుహావిజిత పాదగానవినోద॥ సంక॥

చరణములు.

చక్కనిసామినిన్ను నే - మక్కువతోడనామది -
పెక్కుభంగులనుస్తుతి నిక్కముగజేసెద॥ సంక॥
పన్నగశయనా విన్నపమాలకించి -
క్రన్నననేలుము సుప్రసన్న మాధవక్రీలోల॥ సంక॥

బాయకనిన్నుపూజ - సేయుచున్నానుస్వామిని -
బ్రోయుటనాయమూ రాయపురాధీశశ్రీశా॥ సంక॥

౧౪. శ్రీవాసుదేవాయనమః. తాత్పర్యము.

సూ॥ వసుదేవస్యా పత్యంపుమాన్॥ వసుదేవుని కుమారుడు వాసుదేవుడనిన్ని॥ సూ॥ వసంత్యస్మిన్ జగతీతివాసుః వాసుశ్చాసౌదేవశ్చ వాసుదేవః॥ అన్ని జగములు తనయందు గలదేవుడు॥ వసనివాసె జగతి వసత్యయమితివా॥ చరాచరాత్మకమైన జగమంతయు తనయందుసుఖముగా నివసింప యోగ్యమై చోటిచ్చు దేవుడని తెలియునది॥

క॥ శ్రీవాసుదేవనినుగుతి। సేవేనుసల్పిపూజ లేర్పడసేతున్।
సేవకుడగుచున్ బ్రోచను। దావమ్మాసుప్రకాశ రాయపురీశా॥

౧౪. ఘంటారవప్రియరాగము - ఆదితాళము.

పల్లవి.

వాసుదేవనినుగుతించెదరా - వాసుదేవా॥ వాసు॥

అనుపల్లవి.

వాసిగనినుగుతి వర్ణనసేయుచు-గాసినినొందితి నాకన్నియును బాపకయున్న॥

చరణములు.

అనయమునిన్ను నామసముసంమనపిల్చి -
వినయమునానపూజ - ఘనముగజేయగ -
కనికరమునన్ నాపనవినిగైకొని -
నను దరిజేర్చుచున్న నగరాజనులహరి॥ వాసు॥

చిలువలతల్పమై సెలగినిమించిన - జలనిధిలోజలం చాన్మైదాగిన -
కలుకుమున మందర - కోఘరిపుదాల్చిన -
చెలువలంగసద సింహమైనిలచినను॥ వాసు॥

పరువులిడుచు ప్రేమల్లైగోటికా - తరుణులగురుకుచ స్థలములఘరుగున -
మెచ్చిదాగన సీవెంటనినిగిసే-పరిహాసింపుము రాయపురివాసునన్నేలకృష్ణ॥

౧౫. శ్రీప్రద్యుమ్నాయనమః. తాత్పర్యము.

శ్రీవ్యూహ వైకుంఠమందు శ్రీమన్నారాయణుండు జగత్సృష్టి స్థితి సంహారములనే మనమునకై పరిగ్రహించిన దివ్యస్వరూపములు మూటిలో ప్రద్యుమ్నావతారము మొదటిది రాజసగుణాది స్థానముచే మన్మథ చతుర్ముఖాదులద్వారా జనత్సృష్టిని నడిపించె ప్రద్యుమ్న మూర్తిని నమస్కరించెదను అని తాత్పర్యము.

క॥ ప్రద్యుమ్న లోకరక్షక। ఖద్యోతసమాన తేజ ఖండితదనుజా।
సద్యోముక్తికొసంగను। రద్దువలమను ప్రకాశ రాయపురీశా॥

కీర్తన, ఆనందభైరవి రాగము - మిశ్ర [illegible]

ప్రద్యుమ్న యెంచుకొనగలవా యెంచగలవు [illegible] వి.

అగు [illegible] వి.

సద్యోముక్తి నీవొసగ నిపుణుడవు॥ ప్రద్యు॥

చరణము [illegible].

నన్ను బ్రోవక నన్ను విడువ - నన్ను విడువ - నా [illegible]
కన్నతండ్రి నిన్ను గాదగ బరువా॥ ప్రద్యు॥

ఏలనాపై దయరాదు-దయరాదు-జగ-దీశ్వర నినువినా గతివేరేలేదు॥ ప్ర॥

చాలదయనీనునామీదా - నామీదా - స్వామి -
జాలజుట్టిన నాము కరుణకహాదు॥ ప్రద్యు॥

రాయపురాధీశ వినుము - శ్రీశ వినుము - నా -
న్యాయముసీసొమ్ముగా జేసుకొనుము॥ ప్రద్యు॥

౧౬. శ్రీఅనిరుద్ధాయనమః. తాత్పర్యము.

సూ॥ బ్రహ్మా సూర్వోశ్చ కేతుస్సా దనిరుద్ధః॥ కల్పాదియందు నారాయణుండనిరుద్ధమూర్తియై బ్రహ్మను బుట్టించినవాడు కనుక నున్న॥ సూ॥ ననిరుద్ధతే తరై రిత్యనిరుద్ధః॥ పరులచే నడ్డగింపబడని వాడని తెలియునది.

క॥ అనిరుద్ధనిన్ను సతతము - మనమున పూజింపనట్టి మనుజుండరయం
గనుజీవిత శవమగువా। రణపోషకసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, కల్యాణిరాగము - మిశ్రగతి - ఏకతాళము.

పల్లవి.

అనిరుద్ధనీవిట్టికఠిన మానసుడని - హరిహరి యెరుగనైతిని॥ అని॥

అనుపల్లవి.

అనిశమునిను మదినర్చింపుచున్నట్టి - తనయుడనిమనమునను
చనువునకినుకమానవు - నెనరునూనవు॥ అని॥

చరణములు.

సురుచిరముగనీదు చరణాంబుజములందు -
నిరతమునామది నిల్పిభజింపగ - కరముప్రేమను-నీవువేగనాదు -
సరసకేలరావువచ్చినను - సరిగరక్షింపకున్నావు సంతతమున -
స్మరమరజేసేవికనుసుస్థిరముగను మద్దురితములపో -
దరిమిసను గారవింపకున్నను - సదా నీదాసులలోనినునే -
పరిహాసింపుదు పురహరణుత॥ అనిరుద్ధ॥
ఇలలోనివుదాస సులభుడనుచును-తొలినిమభక్తులెల్ల బలుకగనేవిని -
సలలితంబుగాను నీపదముసన్నిధిబడినాను అశ్రాంతము -
పలుదెరగులుగాను నిన్నేప్రస్తుతించినాను నామీదను -
అలుకబూనెదవేమికోదువల నాచరించితి నయ్యనాకును -
తెలియబల్కుము స్పష్టముగనా దేవరాధరణీవరాహరి॥ అని॥
కాయజారికమలాసనముఖసురగణసేవితపదకమలయుగానిను -
బాయజాలవినుమునేజేసినబాపములనుదునుముపదంబడి -
నీయనుగ్రహధనమునొసగినన్నేలితేనిఘనముఆలాగున -
జేయకున్ననునేటికినీసిగ్గుదక్కదుగుట్టుగనునను -
తోయజాక్షకరుణజూపుమురాయపురవరగేయగిరిధరహరి॥ అని॥

౧౮. శ్రీపురుషోత్తమాయనమః. తాత్పర్యము.

సూ॥ పురుషేషూత్తమః॥ పురుషోత్తమః॥ పురుషులయం దుత్తముఁడున్న స్త్రీప్రాయంబైన సకలాత్మలయందునాయకుని సరణినిత్యానందంబిచ్చువాఁడు పురుషోత్తముం డనంబడును॥

క॥ శ్రీపురుషోత్తమనీవే । ప్రాపనుచునుసంతతంబు భజియించెదనా ।
పాపంబుల నెడబాపను । కాపేలఁడసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, శ్రీరాగము - రూపకతాళము.

పల్లవి.

పురుషోత్తమునినునామము - పొలుపొఁగనేడలతు॥ పురు॥

అనుపల్లవి.

సరసోత్తములుబలుకరిమా - సరమేలరా శ్రీకరుణాజలధీ కరివరదాహరి॥ పురు॥

చరణములు.

సరోజభవగిరిశముఖ - సురాసురులకెల్ల -
పరాత్పరుడవయ్యునునా-పై నీదయలేకుండినపరువాసరిబరువాహరి॥ పు॥
ముదంబుననీపదాంబుజము- లెదఁగానమ్మినాను -
సదాకాలమునునాపై చలమేలరనాకర్మఫలమా వ్యాకులమాహరి॥ పు॥
అనాథరక్షకసనునీ - వనాదరణజేయ -
కనామనవిక్రృపతోవిని కరుణింపుమునన్నరగ - స్కరుణాకరధరణీవర॥ పు॥
పరాకుపలదురాయపుర - హరినాదుపైని -
బిరాననను బ్రోవగయీ-బిగునాతగువానగవా తగవాయిదిఖగవాహన॥

౧౯. శ్రీఅధోక్షజాయనమః. తాత్పర్యము.

సూ॥ అధోక్షాణాం జితేంద్రియాణాం జాయతే ప్రత్యక్షభవతీతివా అధోక్షజః॥ జితేంద్రియులకు ప్రత్యక్షమగుటంబట్టి అధోక్షజుఁడాయెను.

క॥ దండంబు శ్రీయధోక్షజ । ఖండింపుము నా మపూర్వ కర్మములెల్లన్ ।
న్నండ జగమనాశరదో । ర్దండ మహాఘన సుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, శాహాన రాగము - రూపకతాళము.

పల్లవి.

అధోక్షజా సతతము నీ - పదాంబుజంబుల నమ్మితి॥ అధో॥

అనుపల్లవి.

సదాశివార్చిత పదయుగ - సనాతనా సామజపాలన॥ అధో॥

చరణములు.

ధారుణిపై క్రూరుల విదారణ జేసియు దాసుల -
గూరిమితో బ్రోతగా చిన - గుణానవహ మోహనకరా॥ అధో॥

సోదరుడౌ వాలిచేత సుగ్రీవునంకట్టు ముక్తి -
నీదరి జేరిన యాతని - సదంకముగ జేసియు బ్రోచిన॥ అధో॥

రచ్చనుద్రౌపదియువతీ - లొచ్చువడియు నిన్ను నార్తి -
నచ్చుపు భక్తిని వేడిన - నామోదముతో దగావాడిన॥ అ॥

వాసిమీరరాయపురిని - వాసుడవై యుండిన నన్ను -
గాసినొందజేయ నీకు - ఘనంబె సన్నావర దేవర॥ అధో॥

౧౭. శ్రీనారసింహాయ నమః. తాత్పర్యము.

ఈశ్వరోహమహంభోగీ॥ యను ప్రమాణమునకు లక్ష్యముగా బలైశ్వర్య గర్వముచే జీవుడైన తన్ను సర్వేశ్వరుడని భ్రమించి దేవ మనుష్యాదులను బహు హింసలొనర్చినది చాలక తనయందు ఈశ్వర ప్రతి భక్తిచేయలేదను మత్సరమున॥ ప్రహ్లాదో జన్మవైష్ణవః॥ అను ప్రసిద్ధ భగవద్భక్తుడను తన తనయుడైన ప్రహ్లాదుని బహువిధముగా నొప్పించిన హిరణ్యకశిపును ద్రుంచుటకొరకు నరసింహరూపియైన శ్రీహరిని సమస్కరించుచున్నానుట.

క॥ ఓంనారసింహమూర్తి। ఓంప్రహ్లాదనుతకీర్తి యుగ్రస్ఫూర్తి।
ఓంక్లీంహ్లూంఘం ఘ్లీఘ్లూ। హ్రీంహ్రీంరంసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, హిందుస్థానికాపి రాగము - ఆదితాళము.

పల్లవి.

నారసింహాయిందురారా - నన్నుబ్రోవవేరా॥ నార॥

అనుపల్లవి.

ఘోరనైరిసంఘవి - దారమేరుధీరా ఓంకారబీజాక్షరఘోరరక్తలోచన॥

చరణములు.

సర్వమంత్రసర్వయంత్ర సర్వతంత్ర -
సర్వసూన్యసర్వభయ నివారణ సర్వరోగఖండన॥ నార॥

దుష్టభూతనిగ్రహా - శిష్టజనపరిగ్రహా -
దుష్టవారణ్యకశిపు - ధ్వంసిపరాత్పరా॥ నార॥

వాసవనుతప్రహ్లాద - వరదరాయపుర -
వాసవిబుధగణ - వందితపదయుగా॥ నారసింహా॥

౨౦. శ్రీఅచ్యుతాయనమః. తాత్పర్యము.

సూ॥ నచ్యవతీత్యచ్యుతః॥ నాశములేనివాడును శాశ్వతమైన వాడును తనయాశ్రితులచే జారవిడువనివాడగుటచే అచ్యుతుడాయెను॥

క॥ అచ్యుతనీవేగతియని। యిచ్చనుసద్భక్తిపూజ నెప్పుడుసేతుఁ।
మచ్చికతోనన్నుబ్రోవుము। రచ్చవలదుసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, ధన్యాసిరాగము - రూపకతాళము॥

పల్లవి.

అచ్యుతానన్నునమ్మి - లోచ్చనొందఘనమా॥ అచ్యు॥

అనుపల్లవి.

మచ్చికతోనామొర్లె - లిచ్చిబ్రోవునిమరాహరి॥ అచ్యు॥

చరణములు.

ప్రేమతోడసామినీదు - నామకీర్తనంబుజేయు -
నామనోభిమతమివ్వవి - దేమిరామచూమహాత్మ॥ అచ్యు॥

ధారునిలోనినుబోలు - దైవములేదనుచుమదిని -
కోరియున్ననన్నుదుఃఖ - వారిధినిబడద్రోసితి॥ అచ్యు॥

కొండవలెనునిన్నునమ్మి - యుండిపాపచయములునా -
యండజేరవనుచునిర్భ - యంబుతోడనేనుండగ॥ అచ్యు॥

మాయదారివనుచుననీ - మన్కమెంగియుండితేశ్రీ -
రాయపురాధీశనా - యుపేంబునబిగిగట్టుమునే॥ అచ్యు॥

౨౧. శ్రీజనార్దనాయనమః. తాత్పర్యము.

సూ॥ సముద్రమధ్యవర్తినో జనామన్నాసురాన్యద్దతి వానితిజనార్దనః॥ సముద్రమధ్యమందుండెడు జనులనెడు నసురుల బీడించువాడు॥ ప్రళయకాలే జనాన్సర్వా నసిఅర్ధయ తీతివా జనార్దనః॥ ప్రళయకాలమందు నెల్లజనులను తనయందు లయపరచుకొనువాడనుట॥

క॥ జోకలుజేతుజనార్దన । ఖ్యాతిగనాపాతకముల ఖండించియును ।
న్నీతరినిబ్రోవుదేవా । రాతివైరిసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, ఖమాచిరాగము - ఆదితాళము.

పల్లవి.

జనార్దనాయీచలమికమాసరి - సరోజనేత్రాతాతానుతా॥ జనా॥

అనుపల్లవి.

అనాదరణజే - సినానామినిను వినాగతియెవరు సనాతనాసరిగి॥ జనా॥

చరణములు.

ఘనముగనీపదవనజములను - నను దినమ్మునుమనమునవినుతింపుమన చ్చేద॥
పరమపురుషమందరగిరిధరసరసిహరి- గరుడగమనసయరిహరనుతవర॥జనా॥
అసురులయసువులనణపనురాయపు - రసదనపరింధశేషశాయిమెట్టెన॥జనా॥

౨౨. శ్రీఉపేంద్రాయనమః. తాత్పర్యము.

సూ॥ ఇంద్రమనుపగతః అనుజత్వాదుపేంద్రః॥ ఇంద్రునికితమ్ముఁడు గానను పేంద్రుఁడనంబడియె॥. సూ॥ యింద్రరక్షణాయతత్స మీపేస్థిః తో వా॥ ఇంద్రునిరక్షించుటకై అతనివద్దనారాధ్యుఁడైయున్నవాఁడనుట॥ సూ॥ ఇంద్రలోకాదు పరితిష్ఠతీతివాఉపేంద్రః॥ ఇంద్రలోకమునకంటెఁ పైలోకమందున్న నాఁడునుపున్నస్థానముగలవాఁడు గనుకనుపేంద్రుఁడనంబడెను.

క॥ జేజేలుశ్రీయుపేంద్రా। నాజన్మముసఫలమాయెనయ్యానినువినా ।
జేజేలుబేరుబ్రోపుము । రాజితముగనుప్రకాశరాయపురీశా॥

కీర్తన, కాపిరాగము - ఆదితాళము.

పల్లవి.

ఉపేంద్రనయిటురారా - వేగ॥ ఉపేం॥

అనుపల్లవి.

అపారమౌనీ కృపారసమెసఁగ - కృపాళుఁడవై గులుగుచు వేగమె॥ ఉపేం॥

చరణములు.

సతాఘసమునయ హతాబ్జనయనవి-సతానుతిగమన కృతార్థుఁజేయుము॥
అనాదరిణ జేసిన నాసామినిను - వినాగతియెవరు సనాతనాసరిగ॥ ఉ॥
పరాకునికపలదు రాయపురిహరి - పురాణపురుషా ధరారమణశ్రీ॥ ఉ॥

౨౩. శ్రీహరయేనమః - తాత్పర్యము.

బ్రహ్మరుద్రేంద్ర యమ వరుణాది దేవతలను మహాప్రళయమందు హరించి తనయందు లయింపఁజేసికొనువాని వేక ఆబ్రహ్మ పిపీలికాది సమస్త బద్ధాతులయొక్క పాపములను హరించి యేలువాని నమస్కరించెదననుట.

క॥ సతతముహరియనిమదిలో।నతిభక్తినిదలచినట్టి యమలాత్ములకుఁ ।
జెతలెల్లబాపుచుబ్రగచ । క్రతుపతినుతసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, కాంభోజిరాగము - ఆదితాళము.

పల్లవి.

హరిహరినాపై కరుణనుబూనుము॥ హరిహరి॥

అనుపల్లవి.

పరిపరితెరగుల ప్రస్తుతిజేసిన - నిరతమువనుకని కరమునబ్రోవవు॥ హరి॥

చరణములు.

ముముక్షులులను పావనులజేసితి వనుచునుతొల్లిటి ఘనులుదెల్పగ -
వినిముదముననిను ననుదినమునునా- మనమునదలచెద మక్కువతోడ॥
ముదమొమవగనీ పదయుగములనేపదిలముగనునా యెదభజియించెద-
బుధజనరక్షక సదయుడవై ముక్తి-పధమునుజూపుము పావనచరితా॥హ॥
ఇలనురాయపుర నిలయుడవనుచును-సలలితంబుగ సన్నుతిజేసిన -
నిలవరముగనన్నేలుటకికనీ చలమువలదుచం చలనిభదేహ॥ హరి॥

౨౩. శ్రీకృష్ణాయనమః. తాత్పర్యము.

సూ॥ సర్వంకరోతీతికృష్ణః॥ అన్నిటిని సుష్టిజేయువాడును సూ॥ సుకృష్ కరణై దైత్యాః కర్షతీతివా॥ దైత్యుల సంహరించువాడును॥ సూ॥ కృష్ణవివేఖునే కృష్ణవర్ణత్వాద్వా॥ కృష్ణః॥ కృష్ణవర్ణుడనగా నీలమేఘ శ్యాముడై సందున కృష్ణుడనబడును.

క॥ శ్రీకృష్ణనీదురూపము । నాకన్నులజూపినన్ను నానందాబ్ధి ।
జోకగమునుగజేసితి । ప్రాకటముగసుప్రకాశ రాయపురీశా॥

కీర్తన, షరజురాగము - ఆదితాళము.

పల్లవి.

శ్రీకృష్ణదేవా - సేతునీసేవా॥ శ్రీకృష్ణ॥

అనుపల్లవి.

శ్రీకరమగునీసేవనాకొసగి - ప్రాకటముగనా పాపముబాపితి॥ శ్రీకృష్ణ॥

చరణములు.

సోముని గేరెడి మోముతో నుతను -
శ్యామలమౌ దేహచ్ఛాయతో నుతను -
గోముగముద్దు గుల్కుచునిల్చునీ -
కోమలరూపము నేమదినిల్పుదు॥ శ్రీకృష్ణ॥

పొంకముగానిరు వంకల శ్రీభూ - పంకజాక్షులు బాగుగగొల్వగ -
శంఖముచక్రము చేతధరించినా - వంకనునిలచిన వారిజనాభ॥ శ్రీకృష్ణ॥

శ్రీయుతమౌనీ చిన్నియురంబున - శ్రీవత్సంబను చిహ్నము వెలుగగ -
బాయని ప్రేమను రాయపురంబున - నాయెదుటను ప్రసన్నుండై నిలచిన॥

మంగళము.

క॥ మంగళమునీకురఘువర। మంగళమింద్రాదివినుత మంగళమెపుడున్
మంగళము ద్రుతసుదర్శన। మంగళకరసుప్రకాశ రాయపురీశా॥

మంగళము, ఖమాచిరాగము - అటతాళము.

పల్లవి.

మంగళమురామచంద్రా నీకు - మంగళము కీర్తిసాంద్రా॥ మంగళము॥

అనుపల్లవి.

మంగళవిగ్రహమాధవ శ్రీధర - రంగుగ భక్తులరక్షించెడునీకుమంగళము॥

చరణములు.

రాజీవలోచనరాకాశశివదన - నాజన్మమీడేరెనయ్యనీకెపుడు॥ మంగ॥
పాపవిదారణపాలితవారణ - తాపసమందారదాశరథినీకు॥ మంగ॥
అండజవాహనఅంబుదసమదేహ -
నుండవిశయనాఖిలాండనాయక॥ మంగ॥
వాయుసుతావనరాయపురసదన - కాయజజనకకమలజానినీకు॥ మంగ॥

తే॥ గీ॥ బొడ్డువంశపయోదధి పూర్ణచంద్రు ।
డైన శ్రీమూర్తిదాసుని యంతరంగ ।
భక్తునుపుత్రుడననైన బాలకుండ ।
సుదర్శనాఖ్యుడనా పేరుసుజనులార ॥

క॥ శ్రీకరముగ జేసితినే । నీకేశవనామములననిష్టముతోడన్ ।
ప్రాకటముగ బఠియించిన । లోకులకునువరములిమ్ము లోకాధీశా॥

శ్రీసుదర్శనదాస చరణౌశరణం ప్రపద్యే.

శ్రీకేశవనామ సంకీర్తనలు
సంపూర్ణము.



శ్రీరస్తు.

శ్రీ కరివరదరాజస్వామికీర్తన.

సుగంధీవృత్తము.

శ్రీరమామనోవిహార చిన్మయస్వరూపపం ।
కేరుహాబ్జభవాదిదేవ కీర్తితోరుపాదద్వయం ।
ద్వారవిప్రకాశదేవ తారిమై రిసుందరా ।
కారమేరుధీరదివ్య కాంచిపట్టణేశ్వరా॥

కీర్తన, ధన్యాశిరాగము - ఆదితాళము.

పల్లవి.

పరమదయాఘనశరణుకరివరదా । పంకేరుహపాదా॥ శర॥

అనుపల్లవి.

గరుడగమనసురవరమునిసన్నుత - చరణాశరజభవహారతరసుచరిత॥ శర॥

చరణములు.

కరిమకరముచేబడివేసారి - హరిహరియనిపలుమరునినుగోరి -
మొఱలిడబిరబిరజనిమకరిజీరి - కరుణతోమతకరిగాచినశౌరి॥ పర॥

భువిలోపలనేనరుడై బుట్టి - పొలుపుమీరనేజేసినయట్టి -
భ్రమమింతింతనుచునోటబట్టి - పలుకలేనుబ్రోవుముచేబట్టి॥ పర॥

శశిభాస్కరలోచననీపాద - బిసరుహములునమ్మిననామీద -
నిసుమంతకరుణనిడినాబాధలెల్ల - మాన్పిననుబ్రోవగరాద॥ పర॥

వనజనయనఘనముగనాచెంత - కనుసరగనువచ్చియునాచింత -
లనుదినమనమనమునవొక్కింతి । కనికరమూనరకరుణాస్వాంతవ॥

క॥ వరచెన్నపురమునకును । త్తరమునరాయపురమునస్థాపించిన శ్రీ ।
హరిభజనలోనుజేరిన । హరిదాసులబ్రోచువరదుడంతఃకరుణన్॥

శ్రీ క రి వ ర ద స్వా మి కీ ర్త న

సంపూర్ణము.



శ్రీ ర స్తు.

శ్రీప్రసన్నరాఘవపరబ్రహ్మణేనమః.



శ్రీపార్థసారథిపంచరత్నములు.

ఉ॥ శ్రీరమణీమణీహృదయ శేఖరభీకరదైత్యవంశనం ।
వారనరోజజాత ప్రముఖామరపూజిత దివ్యపాదపం
కేరుహజారచోరి తవకింకరపోషణ దివ్యమంగళా ।
కారశుభాననా సుగుణ కంధికృపానిధి పార్థసారథీ॥

కీర్తన, హనుమతోడిరాగము - రూపకతాళము.

పల్లవి.

పాహిమాంపార్థసారథీ - కృపానిధీ॥ పాహి॥

అనుపల్లవి.

దేహవిజితనీలాసుకపోలాగోపాలబాల॥ పాహి॥

చరణములు.

నందగోపాలప్రియసుతా - భక్తజనా - నందకరగోపిజనావృతా -
బృందావనవాసమానిబృందపోషమందహాస॥ పాహి॥
దుష్టదైత్యకులవిభజనా - శశివదనా - శిష్టజనకృపానురంజనా -
అష్టభార్యాసమన్వితాబ్జనేత్రశక్రజామిత్ర॥ పాహి॥
చంచలనిభహేమమకుటాలా - గిరివరధర - వంచితదుర్మదశిశుపాలా -
పంచశరజనక సేవక పాపహరణపద్మచరణ॥ పాహి॥
సరసురవరవినుతవిలాస - నిరుపమాన - తిరువల్లికేశి పురవరవాస -
మునియోగివినోద మోదసహిత ఖేదరహిత॥ పాహి॥

ఉ। ఓజగదీశనీపదము లోలిమదిన్నెర నమ్మినానురా।
నేవపవస్రశతంత్రరెప నీమములన్నిగు గండమూపనర్ ।
గాజలధ క్రివత్నల తిరిషుణసేయుము సంతతంబుగం ।
గాజనకాహరీసుగుణ కంథకృపానిధి పార్థసారథీ॥

కీర్తన, ఖమాచిరాగము - ఆదితాళము.

పల్లవి.

మామవమరకతనిభదేహ - మనసిజహతనుత॥ మామ॥

అనుపల్లవి.

తామరసభవప్రముఖపూజితపా - దారవిందగిరిధరపరమపురుష॥మామ॥

చరణములు.

కపటహృదయజన భుజగసమితి వరగరుడా - దేవా

కాలభయపరిహరణమంగళకరనామా -
చపలదళశత నిభకనకవసనని - శాచరాళిమదహరణ భవతరణ॥ మా॥
ప్రవిమలసుచరిత సురుచిరనవమృదుభాషా - దేవా
భాగవతవర హృదయసీరజ సద్వాసా -
పవనతనయధ్వజ ప్రియసఖనిర్మల బాలచంద్రసమ నిటలమురహరణ॥
గరుడగమన యదుకులతిలక విజితకామా - దేవా
కంజదళనిభ విలోచనశుభదాకారా -
వనరుహజపరిహాసితచరణతిరు - వల్లికేణివాసనుగుణభూషణ॥ మామ॥

ఉ॥ అయ్యయొకన్నవంటి చపలాత్ముని కష్టుని దుష్టచిత్తునిన్ ।
నెయ్యుడగానయైన కనికరంతయు నాపయిబూనికంగృపన్ ।
జయ్యనినాయభీష్టముల చక్కగనిచ్చి రుక్మిణీవరా ।
కయ్యములేలరాసుగుణ కంధికృపానిధి పార్థసారథీ॥

కీర్తన, రీతిగౌళరాగము - మిశ్రగతి - ఏకతాళము.

పల్లవి.

మనవినివినుమా-నేజేయు-మనవినివినుమా-నాపైని-మరచినావా ప్రేమా॥

అనుపల్లవి.

ఆనయమునీపదాంబుజంబుల - వినయమున - మనమునపూజసల్పెద॥

చరణములు.

కరుణానిధిగాదా - నాడెందము - పరికింపగలేదా -
మొరవినదా సదా నాతోవాదా - మునుపైకరధృత మురళీశౌరీనా॥ మ
నెపమెన్నగనౌనా నేనీయెడ - నపరాధినిగైనా -
ఇపుడునాదుభవముల్ - హరించిరన్నేలవదేల గోపాలబాలనా॥ మన॥
నిజదాసుడగాన - నీమదికృప - నిలుపవేమియైనా -
తజబిజిసేయగన్యాయమా - తగువేల తెగువనా - కగువరములనిమ్ము॥
పగవాడనుగారా - అల్లికేణి - పట్టణసంచారా -
నగధరపార్థసారథినీ - నగుమొగ - ముగనుగొనగ మదిగోరెద॥ మన

ఉ॥ మందరధీరనీవిటుల - మాపుడు రేపని - ప్రొద్దుబుచ్చగా ।
నెందుకు - నాదుకోరికెల - నిచ్చెదనిప్పుడటంచు ఘట్టిగా ।
డెందమునందు ప్రేమను గదించియు యంబున - దాసుతో డబ ।
ల్కందగునో హరీ - సుగుణ - కంధి కృపానిధి - పార్థసారథీ॥

కీర్తన, అపరూపరాగము - ఏకతాళము.

పల్లవి.

మాపు రేపనిజరుపనీకు - మరియాడగాదు శౌరీ॥ మాపు॥

అనుపల్లవి.

నీపదాంబుజంబులె దిక్కని - నెరనమ్మితినికను బ్రోచుటకు॥ మాపు॥

చరణములు.

చిన్నకృష్ణ నేకన్నతండ్రి నిన్ను - చెన్నుమీరగనాచిత్తమునందుంచ -
నెన్నినిన్ను గొల్చుచున్న నాభవము - లన్నిమాన్పి నన్నాదరించుటకు॥
తొల్లినీదుభక్తులెల్ల నిర్మలంబౌ - నుల్లమందునని నుంచి పూజసేయ -
కొల్లగాను వారికోర్కెలిచ్చినట్టి - నల్లనయ్య నీవు నాదుకోర్కెలివ్వ॥ మా
జారచోరనీకు శరణంబటన్న - వారిపైనితప్పునక్షమింపనే -
వ్యాఘ్రశైలమునదివసించినపుడు రే - వాజాక్షతిరువల్లికేశవాస॥ మాపు

ఉ॥ బాలుడ తల్లితండ్రులు కృపంబహుముచ్చటమీర వారికే ।
గేలనుగల్లి ముద్దిడుచుకై వడి నన్ను సుశోకవార్ధిలో ।
గూలగజేసి నవ్వుచు నుగుల్కుచునుండెదవో నన్ను బ్రోవగా ।
కాలమిదే హరీ సుగుణకంధి కృపానిధి పార్థసారథీ॥

కీర్తన, ముఖారిరాగము - ఆదితాళము.

పల్లవి.

నీచిత్తము నాభాగ్యము - నీవాడనైతిని సత్యము॥ నీచిత్తము॥

అనుపల్లవి.

మోచింపగాపనియేమియిక - నురగాద్రివాసనారాయణవిభు॥ నీచిత్తము॥

చరణములు.

వేణుగానలోలవిధృతమంధరా - స్మరసుందరా - సుందరకంధరా -
తానుగానెఫలింపనిఫలంబును - దండతాడనముసేయనేనకో॥ నీచిత్త॥
ధీనలోకావనుడనివింటిని - శరణంటిని - తనయుడంటిని -
లేనిపోనితప్పులనుదినంబునా - పైనినెన్న నీకుభావ్యమానకో॥నీచిత్తము॥
ఈశనిన్ను బొగడనెంతవాడను - నినువీడను - నొరులవేడను -
భాసురాంగతిరునల్లికేశని - వాసనావెతలనీవెరుంగవే॥ నీచిత్తము॥

మంగళము, అమీర్కల్యాణిరాగము - రూపకతాళము.

పల్లవి.

మంగళప్రదాయక మంగళదేవతినాయక॥ మంగ॥

అనుపల్లవి.

మంగళకరచరితాస్తు - మంగళాంగమణవినుత॥ మంగ॥

చరణములు.

వారిజదళనిభలోచన - వారిధిగర్వవిమోచన -
వారణక్లేశదుఃఖని - వారణసుగుణఖని -
వారిజసంభవముఖబృందారక - వందితపదయుగ -
పారిజాతహరణాప - బాంధవమాధవమానవ॥ మంగళం॥
మదద్దైత్యచముని గ్రహ - మాయామానుషవిగ్రహ -
మార్తాండసహస్రతేజ - మర్థితరిపురాజ।
బుధజనగణపరితోషక - పుండరీకమునిపోషక -
మదజనకశాలిహోత్ర - మహామునిస్తోత్రపాత్ర॥ మంగ॥
తాపసరక్షణప్రశస్త - ధనుర్దర్శనవృతహస్త -
కాపురుషసమూహభేద - కనకవల్లీనాథ -
పాపకమలభాస్కరపద - పల్లవవీరరాఘవ -
రూపవిజితమ్మనదభవ - రోగవైద్యవేదవేద్య॥ మంగ॥

షష్ఠ్భాషకీర్తన, ఝ్యాంపువర్ణమట్టు - శంకరాభరణరాగము - ఆది.

పల్లవి, గాఢ్సేవుమియెరెండె వర్ఘనత్తపాపినానవ్వావ్హర్ - యూ -

అనుపల్లవి, నీఢ్ణాష్ మైండై శ్రీ సింన్సులెవర్లీవు మిలాంగ్ సింసు॥ గాఢ్సే॥

చరణము. దీనబంధుతుంబినా దిక్కెవరినింగాన -

హేనుమాడిదనన్ను యిూశ్వరాబిరాన -

నానిలత్తియిన్నైవిశనంటు ప్రోటల్మి -

శ్రీనాయకసుదర్శన చిత్తపేటి ఆల్తైశ్రీటి॥ గాఢ్సే॥

ద్విభాషకీర్తన, పున్నాగవరాళిరాగము - ఆదితాళము.

నోపియర్తైశ్రీడి యక్సాక్ -

నీపరనుశ్తైశ్రీయూయి అయికెంపూరివు -

నేరునకింగినియూక్ మైహోవు॥ నోపి॥

సుదర్శనధరుడవు నీవు - సుదర్శనదాసుడను నేను -

తదియిదు కాపాట్టువామ్రెను -

యున్తైశ్రీయూయినంబినే నైశ్రీలాష్ పుల్లి॥ నోపి॥

గీ॥ భక్తిపీపార్థసారధి పంచరత్నములను।


జదివినవినినయూ పురుషులకును।

నున్నతోన్నతమైన సాయుజ్యపదవి।

నంతమునవిచ్చు రుక్మిణీ కాంతవిభుడు॥

రసారథి పంచరత్నములు.

సంపూర్ణము.



ఈ గ్రంథము.

చెన్నపట్టణము చాకలపేట యందుండు

పలి వ్యాగరాయసెట్టిగారి

శ్రీ జరాజేశ్వరీ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

౧౮౯౪ సం.